నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం, డిసెంబరు 06 2024 పేజీలు 8

గుంటూరు పల్నాడు

# గుంటూరు మిర్చి యార్డు అభివృద్ధికి కృషి చేస్తాం

- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- మిర్చి యార్డులో సమస్యలు పరిష్కరిస్తాం
- అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి
- యార్డును త్వరలో విస్తరిస్తాం



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో

**గుంటూరు మిర్చి యార్డులో నెలకొన్న సమస్యలన్ని పరిష్కరించి రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు.**

గురువారం స్థానిక చుట్టగుంట సెంటర్ లోని మార్కెటింగ్ శాఖ కమిషనర్ కార్యాలయంలోని సమావేశ

వార్త 3 లో...

## నూజెండ్ల మండలంలో.రూ.6.83 లక్షల విలువగల ఎరువులు సీజ్

నూజెండ్ల, మేజర్ న్యూస్

విజిలెన్స్ ఎస్పీ రీజినల్ ఎన్ఫోర్స్మెంట్ ఆదేశాల మేరకు బుధవారం వినుకొండ నియోజక వర్గంలోని. నూజెండ్ల మండలం, మూర్తిజాపురం గ్రామంలోని హరిణి ఫెర్టిలిజర్స్ షాపును. రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా షాపులో ఉన్న పురుగు మందుల ఎరువుల ఇన్వాయిస్లను పరిశీలించారు. పలు రిజిస్టర్లను, లైసెన్స్ లను పరిశీలించగా సరైన పత్రాలను షాపు నిర్వాహకులు చూపించలేదు. షాపులో ఉన్న రూ. 6,83,000/-

వార్త 3 లో...



## విద్యార్థులకు త్వరలో హోలిస్టిక్ కార్డులు..!!

- కసరత్తు చేస్తున్న విద్యాశాఖ
- విద్యార్థుల పూర్తి సమాచారం నమోదుకు నిర్ణయం
- ప్రతి ఆరు నెలలకు కొత్త అంశాలు నమోదు
- వసతులు, ఇక్కడ పరిస్థితులు రికార్డింగ్




**విద్యా విధానాన్ని పటిష్టంతం చేసేందుకు ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. అందులో భాగంగా విద్యార్థులకు కొత్తగా హోలిస్టిక్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.. ప్రతి కార్డు పైన, లోపలి పేజీల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థి సమాచారం మొత్తం ఈ కార్డులో ఉంటుంది. ఇందులో విద్యార్థి ఎత్తు, బరువు, బ్లడ్ గ్రూపు, చదువుతున్న పాఠశాల, వివరాలను పొందుపరుస్తారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పాఠశాలల్లో, విద్యార్థుల్లో వచ్చే మార్పులను నమోదు చేస్తారు. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక రేటింగ్ ఇచ్చేందుకు కూడా విద్యాశాఖ ప్రణాళికను రూపొందిస్తోంది. పాఠశాలలో అందిస్తున్న విద్య, మౌలిక సదుపాయాలను కూడా ఈ కార్డులో నమోదు చేస్తారు....,.**

గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక, సూర్య బ్యూరో

ప్రతీ కార్డుపై లోపలి పేజీల్లో క్యూఆర్ కోడ్
విద్యార్థి పూర్తి సమాచారం నమోదు
ప్రభుత్వ పాఠశాలలకు విద్యాశాఖ రేటింగ్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇకపై హోలిస్టిక్ కార్డులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థి ఎత్తు, బరువు, బీఎంఐ,

వార్త 3 లో...

## కౌలు దారులకు తెస్తున్న నూతన చట్టాన్ని స్వాగతిద్దాం

**- జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మాత్యులు కింజరపు అచ్చే నాయుడు ను ఈనెల 5వ తేదీ న గుంటూరులో కలిసి ఆంధ్రప్రదేశ్ లోని కౌలు రైతులకు భద్రత కల్పిస్తూ ప్రత్యేక చట్టాన్ని రూపకల్పన చేస్తున్నందుకు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అభినం దించారు. రాష్ట్రంలో పంటలు పండిస్తూ అతివృష్టి, అనా వృష్టి, అకాల వృష్టి లకు నష్టపోతూ పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పులు పాలవుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ప్రధానంగా కౌలుదారులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌలు దారులకు భద్రత కల్పిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ, సబ్సిడీలు తదితర సౌకర్యాలు పంటలు పండించే కౌలుదారులకే దక్కాలని తెలుగుదేశం పార్టీ లోక్ సభ పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయులు లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీలు కౌలు దారులకే అందే విధంగా కృషి చేయాలని కోరటాన్ని స్వాగతిస్తున్నాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయం చేస్తున్న 60 లక్షల హెక్టార్లలో అత్యధిక భాగం కౌలుదారులే పంటలు పండిస్తున్నారని వారికోసం ప్రత్యేక చట్టం తీసుకురావడంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్న బుడితి రాజశేఖర్ చేస్తున్న కృషి అభినందనీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీరందరి కృషి ఫలించి ఆంధ్రప్రదేశ్ లో కౌలు దారులకు భద్రత లభిస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సదుపాయాలు కౌలు దారులకే భవిష్యత్తులో అందగలవని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని తుమ్మపూడి, చిలువూరు, కేఆర్ కొండూరు, పెనుమూలి గ్రామాల్లో అధికారులు నాయకులు కలిసి గ్రామసభలు నిర్వహించారు. న్యూ హౌసింగ్ కాలనీలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామాల్లో మంజూరైన సిసి రోడ్లకు టెంకాయలను కొట్టి శంకుస్థాపన.లు జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి బి. సాయిబాబు మాట్లాడుతూ మండలంలోని తుమ్మపూడి గ్రామంలో హౌసింగ్ కాలనీకి సంబంధించి రెండు లేఅవుట్లు ఉన్నాయని 29 మంది లబ్దిదారులు ఇళ్లను పూర్తి చేయలేదన్నారు. ఇళ్లకు సంబంధించి అధికారులతో మాట్లాడి సమస్యలను తీర్చే విధంగా చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయ నేదానిపై అధికారులతో జిల్లా పరిపాలనాధికారి ఆదేశాల మేరకు మాట్లాడటం జరిగిందన్నారు. ఉపాధి హామీ పనులు, పల్లె పండుగ పనులు, సాధారణ నిధులు మంజూరు పై మాట్లాడటం జరిగిందన్నారు. పంచాయతీలలో గృహాల పన్నులపై నూతనంగా అప్లోడ్ చేశామని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అధికారుల పనితీరును తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ఎంపీపీ షేక్. జబీన్, మండల టిడిపి అధ్యక్షురాలు కేసం. నేని శ్రీ అనిత, ఈ ఓ పి ఆర్ డి. జవహర్ లాల్ నెహ్రూ, ఏ ఈ లు సుబ్బారావు, గోవర్ధన్ వేణుగోపాలస్వామి, గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ,ఎంపిటిసి సభ్యులు, మండల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని వైద్యులు..

**సమయపాలన పాటించని సిబ్బంది**

**క్యాంపులు,లీవులతో దుమ్మా కొడుతున్న వైద్యులు**

**అవస్థలు పడుతున్న రోగులు**

**పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి**




పెదకాకాని, మేజర్ న్యూస్:– పేరుకు మాత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానీ ఇక్కడ పరిస్థితులు మాత్రం పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. అరకొర వైద్యంతో జాడ లేని వైద్యులు, ఒక వైద్యాధికారి ఒకరోజు సెలవ మరో రోజు క్యాంపుల పేరుతో దుమ్మా...మరొక వైద్యులు అసలు రానే రారు.... దీంతో రోగులకు అవస్థలు. మండల పరిధిలోని పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి. గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేద,మధ్య,బడుగు, బలహీన వర్గాల వారికి ఉచితంగా వైద్య సేవలు అందించే సదుద్దేశంతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. వీటి సేవల వలన ఈ వర్గాలకు చెందిన వ్యాధుల బాధితులు పట్టణ ప్రాంతాలకు పరిగెత్తాల్సిన పరిస్థితులు, ఆర్థిక భారానికి గురికావాల్సిన ఆవశ్యకతను తలెత్తే అవకాశాలు లేకుండా చేయడం కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పడం వాటిలో పలు కేంద్రాలు లక్ష్య సాధనలో ముందంజలో పయనించడం కూడా జరిగాయి. చుట్టుపక్కల గల సుమారు నాలుగు నుంచి ఏడు గ్రామాలకు ఈ కేంద్రం వైద్య సేవలలో ఆరోగ్య ప్రధాయనిగా చెప్పబడింది. వైద్య సేవలు పరంగా పిహెచ్ సి పనితీరు కూడా విమర్శకరమైన రీతిలో సాగుతున్నది. డాక్టర్లు ఏ సమయాల్లో నిర్దిష్టంగా ఉంటారో చెప్పలేని పరిస్థితి. యధా రాజా....తథా ప్రజా... అన్నట్లు వైద్య సిబ్బంది. క్రింది స్థాయి సిబ్బంది పని విధానాలు కూడా ప్రశ్నార్థకంగా మారిన ఫలితంగా వైద్య సేవల కోసం వచ్చిన రోగులు దీనంగా ఎదురుచూపులు చూడవలసి వస్తున్నది. వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో సైతం ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా వైద్యశాల పరిస్థితిపై నోరు మెదపటంలేదు. వసతుల మాట ఏమో కానీ ఉన్న డాక్టర్లు సక్రమంగా రావడం లేదని రోగులు వాపోతున్నారు. అధికారులు, పాలకులు పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. సాయంత్ర సమయంలో వైద్యశాలల్లో కనీసం పట్టించుకునే వారే ఉండరని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పేరుకే పిహెచ్ సి అన్న చందానా రోగులు కూడా కరువైనట్లుంది. ఆసుపత్రిలో ప్రధాన విధులు నిర్వహించే ప్రధాన వైద్యులే సక్రమంగా విధులకు హాజరవరని రోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించే విధంగా వైద్యులను, సిబ్బందిని ఉండే విధంగా చూడాలని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతులకు భూసార పరిరక్షణ పై అవగాహన



దుగ్గిరాల, మేజర్ న్యూస్ .దుగ్గిరాల మండల పరిధిలోని గొడవ.ర్రు గ్రామంలో ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా రైతులకు భూసార పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి .శిరీష ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో పి శిరీష పాల్గొని మాట్లాడుతూ విచక్ష.ణా రహితంగా రసాయనికి ఎరువులు పురుగు మందులు వాడటం వల్ల . భూమి సారాన్ని కోల్పోతుందన్నారు .భూసార పరిరక్షణ పై రైతులందరూ అవగాహన కలిగి అవసరమైన మోతాదు మేరకు రసాయనక ఎరువులు వాడాలన్నారు .పశువుల ఎరువు ,వానపాముల ఎరువులు, జీవన ఎరువులు వినియోగించాల న్నారు. ద్రవ జీవామృతాలను నేలకు అందించడం వలన నేలలో ఉన్న సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని శిరీష అన్నారు. సూక్ష్మజీవులు వృద్ధి చెందడం వలన మొక్కల దిగుబడి పెరుగుతుందని ఆరోగ్యకరమైన నేలల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం ప్రజలకు అందుతుందని తద్వారా. . సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చుననీ శిరీష అన్నారు. చివరగా రైతులకు ద్రవ మరియు ఘన జీవామృతాన్ని తయారు చేసే విధానాన్ని చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలు ఫార్మర్ సైంటిస్ట్ దిలీప్, వి. ఏ. ఏ .పవన్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పంకజ్ కు ప్రతిష్టాత్మక సీఐఐ అవార్డు

**అవార్డును ప్రదానం చేసిన కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్**




మంగళగిరి మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన పర్యావరణ శాస్త్రవేత్త మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్ పాఠక్ కు 2024 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక సీఐఐ 4ఆర్ అవార్డు లభించింది. కేంద్ర పరిశోధన రంగ సహకారంతో భారతీయ వాణిజ్య మండలి (సీఐఐ) ఇటీవల న్యూఢిల్లీలో వ్యర్థాల నుంచి సంపద సృష్టించే సాంకేతికతపై 9వ అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ శాస్త్రవేత్తల సేవలను కొనియాడి అవార్డులను ప్రదానం చేశారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ పంకజ్ పాఠక్ గడచిన ఆరేళ్లుగా పర్యావరణ పరిరక్షణ. వ్యర్థాల సమగ్ర నిర్వహణపై పరిశోధనలు చేస్తున్నారు. ఎక్సెన్స్ ఇన్ ఇన్నోవేషన్ సొల్యూషన్స్ పై ఆమె తయారు చేసిన పత్రాలను పరిశీలించిన సీఐఐ కేంద్ర కార్యాలయం 2024 వార్షిక సంవత్సరానికి గాను డాక్టర్ పంకజ న్ను పరిశోధన మరియు విద్యా సంస్థల కేటగిరీలో అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ పంకజ్ పాఠకు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్, వీసీ ఆచార్య మనోజ్కుమార్ అరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్లు అభినందించారు.

# గుంటూరు మిర్చి యార్డ్ అభ్యున్నతికి కృషి చేస్తాం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మందిరంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ విజయ సునీత, శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు, ఎండీ నసీర్ అహ్మద్, గళ్లా మాధవి, జిల్లా సంయుక్త కలెక్టర్ మిర్చి యార్డ్ పర్సన్ ఇంచార్జ్ ఏ భార్గవ్ తేజ తో కలిసి గుంటూరు మిర్చి యార్డ్ పై రైతులు, అధికారులు, ఎగుమతి, దిగుమతి దారులు, వేమెన్స్ తో సమావేశం నిర్వహించారు.



మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మిర్చి యార్డులో రానున్న మూడు నెలల్లో వచ్చే మిర్చిటిక్కీలను దృష్టిలో ఉంచుకొని మిర్చి రైతులకు సమస్యలు లేకుండా మిర్చి అమ్మకాలు సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.

మీడియాలో వచ్చిన కథనాలు పై ఇప్పటికే మిర్చి యార్డులో విజిలెన్స్ కమిటీ ద్వారా విచారణ జరిపామన్నారు. నివేదిక అందాక చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రజా ప్రతినిధులు అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ రానున్న మూడు నెలల్లో మిర్చి రైతులకు ఇబ్బంది లేకుండా యార్డులో అమ్మకాలు జరిగేలా చర్చించడం జరిగిందన్నారు. మిర్చి యార్డులో కమిషన్ ఏజెంట్ల లైసెన్సులు జారీ విధానంను పూర్తిస్థాయిలో పరిశీలించటం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జారీ చేసిన 687 కమిషన్ ఏజెంట్ల లైసెన్సులను పూర్తిస్థాయిలో పరిశీలించి నిబంధన మేరకు వ్యాపారం చేయని వారిని గుర్తించి రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థిక స్తోమత, బ్యాంకు గ్యారంటీ విలువ ఉన్నవారికే లైసెన్సులు మంజూరు చేసేలా పటిష్ట విధానంతో నూతన లైసెన్సులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిర్చి యార్డు లో ఈ నామ్ విధానంను తప్పనిసరిగా అమలు చేస్తామని, క్షేత్రస్థాయిలో అమల్లో వస్తున్న ఇబ్బందులను దశలవారీగా పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. యార్డులో వేమన్ల సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

యార్డులో ప్రస్తుతం వస్తున్న మిర్చి టిక్కీల నిల్వలకు అనుగుణంగా స్థలం లేనందున సమీపంలోని 100 నుంచి 200 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మిర్చి యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన మిర్చి యార్డు ఏర్పాటుకు 100 కోట్లు వరకు ఎగుమతి వ్యాపారులు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించడం స్వాగతిస్తున్నామని, నూతన మిర్చి యార్డు ఏర్పాటు పైనే ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.

సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామన్నారు.

గత ప్రభుత్వం.రూ.1600కోట్లు ధాన్యం కొనుగోలుకు బకాయిలు పెట్టిందన్నారు. రైతుభరోసా సైతం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ. 6,000 తో కలపి రూ.15000 మాత్రమే ఇచ్చిందన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 5 నెలలు కూడా ముగియకముందే రైతులకు వ్యవసాయ రంగానికి అన్యాయం జరుగుతుందని మాట్లాడే నైతిక హక్కు గత ప్రభుత్వ నాయకుడికి లేదన్నారు.

ప్రస్తుతం రైతుల ఇన్సూరెన్స్ కోసం మంత్రులతో సబ్ కమిటీ వేసి చర్చించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా కేవలం నామమాత్రంగా మూడు శాతం రైతులతో బీమా ప్రీమియం కట్టించుకొని ఖరీఫ్, రబీలోనూ పంటలకు ఇన్సూరెన్స్ చేయటం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పై నిర్లక్ష్యం చేసి రైతులకు బకాయిలు పెట్టిన రూ. 1600 కోట్లను అధికారం చేపట్టిన వెంటనే రైతులకు చెల్లించడం జరిగిందన్నారు.

ప్రస్తుతం పకడ్బందీ ప్రణాళికతో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు 48 గంటల్లోనే వారికి నగదు జమ చేయటం జరుగుతుందన్నారు. మెకానైజేషన్ విధానం వల్ల ధాన్యంలో కొంత తేమశాతం ఉంటుందని నూతన సాంకేతిక పద్ధతులతో తేమ శాతం తగ్గించేలా అవసరమైన చర్యలను తీసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకంను కేంద్ర ప్రభుత్వం రూ.6000, రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000తో కలిపి మొత్తం 20,000 అందించేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు.

ఫెంజలు తుఫాను కారణంగా తడిసిన ధాన్యంను రైతుకు ఇబ్బందిలేకుండా తేమశాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తొలుత సమావేశంలో రాష్ట్ర శాసనసభ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయం, మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గుంటూరు మిర్చి యార్డు కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువస్తారని తెలిపారు. మిర్చి యార్డులోని సమస్యలన్నీ పరిష్కరించి రైతులకు మంచి గిట్టుబాటు ధరలు కల్పించేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, వ్యాపారులు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.

1.5 లక్షల మిర్చి టిక్కీలు ఎగుమతి జరిగి రూ.10వేల కోట్లు టర్నోవర్ జరుగుతుందని, మార్కెట్ ద్వారా ప్రభుత్వానికి రూ.100 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 2000 మంది రైతులు మిర్చి అమ్మకాల కోసం మార్కెట్ యార్డుకు వస్తున్నారని, ఇక్కడి నుంచి మిర్చిని ఇతర రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోని 20 దేశాలకు ఎగుమతి జరుగుతుందన్నారు.

శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ మిర్చి యార్డులో నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వం కమిషన్ ఏజెంట్లకు లైసెన్స్ మంజూరు చేశారని, మచ్చు, కటింగ్ పేరుతో దోపిడీ చేస్తున్నారని, సకాలంలో కొనుగోలు చేసిన మిర్చికి నగదు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు.

శాసనసభ్యులు మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల్లో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ కమిటీ నివేదిక అధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

శాసనసభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ మిర్చి సరుకు రవాణాకు సంబంధించి లారీ యూనియన్ గుత్తాధిపత్యం ను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో రైతు ప్రతినిధులు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జీరో వ్యాపారం వలన ప్రభుత్వానికి రావాల్సిన రూ.200 కోట్ల ఆదాయానికి కేవలం రూ.100 కోట్లు మాత్రమే వస్తుందని, దిగుమతి, ఎగుమతి, అధికారులు భాగస్వామ్యంతోనే జీరో వ్యాపారం సాగుతుందన్నారు.

యార్డులో మిర్చి టిక్కీల నిల్వ చేయటానికి స్థలం లేదని, 100 నుంచి 200 ఎకరాల్లో నూతన యార్డు ఏర్పాటు చేస్తే అందరికి సౌకర్యంగా ఉంటుందన్నారు. దీని కోసం ఎగుమతి వ్యాపారుల తరుపున రూ.100 కోట్లు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అమ్మకాలు జరిగిన వెంటనే సరుకును జాప్యం లేకుండా వెలుపలికి పంపిచాలని, సరుకు రవాణాకు లారీల యూనియన్ లు గుత్తాధిపత్యంతో అధికంగా రవాణా చార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేమెన్స్ మాట్లాడుతూ ఈనామ్ లో లాట్ ఐడీ కేటాయింపు జాప్యం వలనే డెలవరీ రసీదులు ఆలస్యంగా జరుగుతుందన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ జెడీ శ్రీనివాసరావు, విజిలెన్స్ జెడీ రాజశేఖర్, మిర్చియార్డు కార్యదర్శి ఆంజనేయులు, ఎగుమతి,దిగుమతి వ్యాపారులు, రైతులు, వేమెన్స్ పాల్గొన్నారు.

---

### నూజెండ్ల మండలంలో.రూ.6.83 లక్షల

## విలువగల ఎరువులు సీజ్

(మొదటి పేజీ తరువాయి)

విలువగల ఎరువులను ఫ్రీజు చేశారు.,.6 ఏ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో పి. శివాజీ ఇన్స్పెక్టర్ రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్, గుంటూరు, చల్లగుండ్ల ఆదినారాయణ, అగ్రికల్చర్ ఆఫీసర్,రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్, గుంటూరు, నూజెండ్ల మండల వ్యవసాయ అధికారి సుగుణ బేగం పాల్గొన్నారు.

## విద్యార్థులకు త్వరలో హెూలిస్టిక్ కార్డులు..!!

బ్లడ్ గ్రూప్ సహా పూర్తి వివరాలను ప్రతీ ఆరు నెలలకు ఒకసారి వీటిలో నమోదు చేస్తారు. ఇప్పటి వరకు ఇస్తున్న ప్రోగ్రెస్ కార్డులకు మార్పులు చేర్పులు చేసి ఈ హెూలిస్టిక్ కార్డులను రూపొందించారు. ప్రతీ కార్డులోనూ క్యూఆర్ కోడ్ ను అధికారులు ముద్రించారు. ఈ కార్డులు విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి, విద్యార్థిని మరింతగా తీర్చిదిద్దేందుకు తోడ్పడతాయని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న విద్య, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను బట్టి 1 నుంచి 5 వరకు స్టార్లు ఇస్తారు. దీంతో రేటింగ్ తక్కువగా ఉన్న స్కూళ్లపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి వాటిని మెరుగుపరిచే వీలుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

వచ్చే నెల 7 లోగా ఈ ప్రక్రియ పూర్తిచేసి, పేరెంట్స్ టీచర్ మెగా మీటింగ్ లో చర్చించాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ మీటింగ్ కు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని, ఆహ్వాన పత్రికలు కూడా సిద్ధమయ్యాయని తెలుస్తోంది. పేరెంట్స్ కు ఆహ్వాన పత్రిక పంపడంతో పాటు వారి మొబైల్ ఫోన్లకు సందేశాలు కూడా పంపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# గోరంట్ల రిజర్వాయర్ పనుల జాప్యంపై కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశం

## గుంటూరు నగర కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి



గుంటూరు, మేజర్ న్యూస్ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని విలీన గ్రామాల ప్రజలకు త్రాగునీటిని అందించడానికి ప్రతిపాదించిన గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు అత్యవసరమని, అగ్రిమెంట్ మేరకుబ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయని కాంట్రాక్టర్ కి నోటిసు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసు లు గురువారం ఆదేశించారు. గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ పనులు, తక్కెళ్లపాడులో పంపింగ్ లైన్ మీద ఏర్పడిన లీకును పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గోరంట్ల కొండ మీద రిజర్వాయర్ నిర్మాణం వలన చుట్టు పక్కల పలు ప్రాంతాలకు త్రాగునీటి కొరతని తీర్చడానికి వీలు కల్గుతుందన్నారు. అటువంటి ప్రాధాన్యత కల్గిన రిజర్వాయర్ పనులు ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగాయని, ఇక నుండి అలా జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. రిజర్వాయర్ నిర్మాణ పనులను టెండర్ అగ్రిమెంట్ మేరకు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయని కాంట్రాక్టర్ కి నోటీసులు ఇవ్వాలని, తదుపరి స్పందన మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం తక్కెళ్లపాడు గ్రామంలో గుంటూరు హెడ్ వాటర్ వర్క్స్ వచ్చే త్రాగునీటి పంపింగ్ లైన్ పై ఏర్పడిన లీకును పరిశీలించి, త్రాగునీటి వృధాని అరికట్టడానికి లీకు మరమత్తు పనులను యుద్దప్రాతిపదికన చేపట్టాలని డిఈఈని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు ఎప్పటికప్పుడు పైప్ లైన్లను పరిశీలిస్తూ ఉండాలని, ఎక్కడైనా లీకులు గుర్తిస్తే ప్రాధమిక స్థాయిలోని మరమత్తు చేయాలన్నారు. పర్యటనలో ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ రమేష్ బాబు, హనీఫ్, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, ఏఈలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుంటూరులో డిసెంబర్ 20 నాటికి ఇల్లు పూర్తి చేయాలి



గుంటూరు, మేజర్ న్యూస్

గుంటూరు నగరపాలక సంస్థ హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనుల కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లు, స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు డిశంబర్ నాటికి నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేసేలా హౌసింగ్, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్ లో ఇంజినీరింగ్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎమినిటి కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, మెప్మా సిబ్బందితో హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ళ నిర్మాణ పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత లే అవుట్స్ వారిగా ఇళ్ళ నిర్మాణం ఏ మేరకు పూర్తి అయింది, గ్రౌండ్ లెవల్ ఎన్ని ఉన్నది, మౌలిక వసతులు, బిల్స్ చెల్లింపు, ఇసుక, సిమెంట్, ఇనుము లభ్యత తదితర అంశాలను లే అవుట్ల వారీగా ఎమినిటి కార్యదర్శులను, కాంట్రాక్టర్లను అడిగి తెల్సుకొని, మాట్లాడుతూ హౌసింగ్ లే అవుట్స్ ల్లో ఇళ్ల నిర్మాణపనులు కాంట్రాక్టర్ల వారీగా ఇచ్చిన టైం లైన్ మేరకు జరగాలని, నిర్మాణ పనుల కాంట్రాక్ట్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్దం చేసుకోవాలన్నారు. కాంట్రాక్టర్లు నిర్మాణ పనులపై చెక్ లిస్టు అందిస్తామని, అందుకు తగిన విధంగా నాణ్యతా ప్రమణాలు పాటిస్తూ పనులు వేగంగా చేయాలన్నారు. అలాగే స్వంతంగా నిర్మాణం చేసుకునే వారు కూడా త్వరగా చేసుకునేలా తోడ్పాటుని అందించాలన్నారు. ఇప్పటికే పేరేచర్ల లే అవుట్ లో నీటి సమస్య పరిష్కారానికి బోర్లు ఏర్పాటు చేశామని, త్వరలో లే అవుట్ ప్రధాన రోడ్ మరమత్తులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. స్థల లబ్దిదారుల్లోని డ్వాక్రా సభ్యులకు బ్యాంక్ ల నుండి రూ.35 వేలు ఋణం అందించేలా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నమెప్మా సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, మంగళవారం నాటికి రుణాలు మంజూరు పూర్తి చేయాలన్నారు. ప్రతి లే అవుట్ లో ఇళ్ల నిర్మాణ పనులపై నోడల్ అధికారులు కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. లే అవుట్ ల వారిగా ఎప్పటికప్పుడు పనుల పురోగతి పై నివేదిక ఇవ్వాలని, అధికారులు సమన్వయంతో పనుల వేగవంతంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనులు పూర్తి అయిన వాటికి సంబందించి బిల్లుల ఆన్ లైన్ ఎమినిటి కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో ఎప్పటికప్పుడు చేయాలని, జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు.

సమావేశంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, మెప్మా పిడి విజయలక్ష్మీ, హౌసింగ్ ఈఈ శంకర్రావు, ఈఈ సుందర్రామిరెడ్డి, ఉపా సెల్ పిఓ రామారావు, హౌసింగ్ డిఈఈలు, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేడు శివాలయం హుండీలు లెక్కింపు

- ఆలయ ఉప కమిషనర్ కె.బి. శ్రీనివాసరావు



పెదకాకాని,మేజర్ న్యూస్: శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి హుండీలు గుంటూరు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ వారి అనుమతి పొందిన అధికారి వారి పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ కె.బి. శ్రీనివాసరావు తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ప్రముఖ దర్శకులు ఆర్థిక సహాయం



ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:– ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పర్ఫామెన్స్ అండ్ ఫైన్ ఆర్ట్స్ లోని థియేటర్ ఆర్ట్స్ విద్యార్థులకు ప్రముఖ దర్శకులు నటులు వ్యాపారవేత్త డాక్టర్ ముప్పవరపు సురేష్ బాబు రూ. 1లక్ష ల ఆర్థిక సహకారం అందజేశారు. వర్సిటీ విద్యార్థులు సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాల్లో పాల్గొంటున్న సందర్భంగా వారి ప్రదర్శనలకు సంబంధించి అవసరమయ్యే%శీ%దుకు దృశ్య బంధ నిర్మాణం తదితర అవసరాల నిమిత్తం ఆర్థిక సహకారాన్ని ఇన్చార్జి వీసి ఆచార్య కే గంగాధర రావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ముత్తవరపు సురేష్ బాబు రానున్న రోజుల్లో రంగస్థలం అభివృద్ధి నిమిత్తం అవసరమగు అన్ని విషయాలలో తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నాటక విశ్లేషకులు, పరిశోధకులు,నటులు, దర్శకులు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు,డిపార్ట్మెంట్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ శాఖాధిపతి ఆచార్య ఎల్.వి నాగభూషణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ఈ నెల 6 నుంచి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

గుంటూరు, మేజర్ న్యూస్

ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులురేపటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు :స్పీకర్ అయ్యన్నపాత్రుడు.గ్రామస్థాయిలో భూతగాదాలు, రీ సర్వే అవకతవకలకు పరిష్కారాలు.ఎమ్మార్వోతో పాటు ఆర్ఐ , వీఆర్ఓ, మండల సర్వేయర్, అధికారులు పాల్గొంటారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారు. గ్రామ సభల ద్వారా భూ సమస్యలుపరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు 45 రోజుల్లో భూ సమస్యల పరిష్కారం ఉంటుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# మల, మూత్ర విసర్జనకు పాల్పడితే జరిమానా



**తెనాలి, మేజర్ న్యూస్** పట్టణాన్ని బహిరంగంగా మల, మూత్రవిసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దే దుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న బుధవారం ఒక ప్రకటనలో కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ మరియు స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా పట్టణాన్ని స్వచ్ఛత లో దేశంలోనే ముందంజలో ఉండేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అధ్యాప కులు, స్వయం సహాయక సంఘాలు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. బహిరంగంగా మల, మూత్ర విసర్జనకు పాల్పడితే జరిమానా విధిస్తామని ఆయన హెచ్చరించారు.

# పోరుబాట పేరు చెప్పి శాంతిభద్రతలు దెబ్బతీయాలనే కుట్ర: చీఫ్ విప్ జీవీ

## జగన్ ప్రజల కోసం పోరుబాట కాదు.. క్షమాభిక్ష యాత్ర చేయాలి: జీవీ

వినుకొండ మేజర్ న్యూస్

ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో పోరుబాట పేరుచెప్పి రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతీయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల ఉద్యోగాలు వస్తున్న తరుణంలో ఆ వాతావరణం చెడగొట్టాని కే ఇలాంటి కుయుక్తులని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు, ఉద్యోగాలు రావడం ఓర్వలేక కులాలు, మతాలు, వర్గాల మధ్య చిచ్చుపెట్టాలనే పోరుబాట అని మండిపడ్డారు. ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్రంలో పోరుబాట యాత్రలు అన్న మాజీ సీఎం జగన్ ప్రకటనపై ఈ మేరకు గురువారం గుంటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నిప్పులు చెరిగారు జీవీ. రాష్ట్రం, దేశం దాటి అంతర్జాతీయ స్థాయిలో తెలుగువారు ప్రతిష్ఠను మంటగలుపుతున్న వ్యక్తి జగన్ అన్నారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రిపై అమెరికాలో కేసు అంటే అంతకంటే సిగ్గుచే టు, తలవంపులుఇంకేమైనా ఉంటుందా అని ప్రశ్నించారు. సౌర విద్యుత్ తక్కువకు కొన్నామంటున్న జగన్ గుజరాత్ కంటే ఎక్కువ ఎందుకు పెట్టారు, 8సార్లు విద్యుత్ ఛార్జీలు ఎందుకు పెంచారో ప్రజలకు చెప్పాలన్నారు. 24గంటల కరెంట్‌తో పాటు 5ఏళ్లు ఒక్క రూపాయి కూడా పెంచని చంద్రబాబు గత పాలనతో పోల్చుకోవడం వల్లనే జగన్‌కు ప్రజలు సరైన శిక్ష కూడా వేశారన్నారు. వ్యవసాయంలో రూ.10వేల కోట్లు బిల్లులు ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. జగన్ పోరుబాట చేపట్టే ముందు తన




ప్రశ్నలకు సమాధానం చెప్పి అప్పుడు యాత్రలకు వెళ్లాలని సవాల్ విసిరారు. ధాన్యం బకాయిలు 1690 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చాక బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు. అన్నపూర్ణలాంటి ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ఎక్కువ రైతుల ఆత్మహత్యలు ఎందుకుజరిగాయో సమాధానం చెప్పాలన్నారు. నాడు 3వేల 480 కోట్ల రూపాయల విద్యాదీవెనల బకాయిలు ఎందుకు చెల్లించ లేదో చెప్పాలన్నారు. ఫీజులు కట్టకపోవడం వల్ల ఈరోజుకీ వేలాదిమంది విద్యార్థుల సర్టిఫికేట్లు కళాశాలల్లో ఉండిపోయాయని, అది పాపా కాదా అని తూర్పార బట్టారు. విద్యార్థులను గుట్కా, గంజాయి పేరిట చెడగొట్టారన్నారు. ధనదాహంతో మాఫియాలకు కొమ్ముకాసి లక్షలమంది విద్యార్థుల భవిష్యత్‌ను బలిపీఠంపై పెట్టారన్నారు. ఇప్పటికై ప్రజలు వైకాపాను ఎందుకు తిరస్క రించారా ఆలోచించుకుని బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ప్రజలు ప్రతిసారి మోసపోవడానికి సిద్ధంగా లేరని, జగన్ పోరుబాట పట్టినా, పొర్లుదండాలు పెట్టినా ఎవరు నమ్మరన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుంటే భవిష్యత్తులో ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా అయినా ఇస్తారన్నారు. రైతులు, విద్యార్థులకు చేసిన మోసాలకు వారి క్షమాపణలు చెప్పాలన్నారు. దళిత, గిరిజనులు వేలాది బ్యాక్‌లాగ్ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలన్నారు. భవిష్యత్‌లో పేదలకు మళ్లీ ఉచిత విద్యుత్ ఇచ్చేది, రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండగ చేసేది కూటమి ప్రభుత్వమే అన్నారు. 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్నారు.

# నేల సంరక్షణతోనే... జీవకోటి సుభిక్షం

## - వ్యవసాయ అధికారి అరుణ

ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ నేల సంరక్షణతోనే జీవకోటి సుభిక్షంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి అరుణ అన్నారు. గురువారం చాగంటివారి పాలెం రైతు సేవా కేంద్రంలో ప్రపంచ నేల దినోత్సవం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో . వ్యవసాయ అధికారి మాట్లాడుతూ .ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రైతులందరూ రసాయనిక ఎరువులు వినియోగం విపరీతంగా పెరిగి పోయిందన్నారు. దీని వల్ల నేలలో సహజ సారం దెబ్బతింటోందని,పంటల దిగుబడి బాగా తగ్గిందన్నారు. దిగుబడిని పెంచేందుకు ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిందని దీని వల్ల భూమి సారహీనం అవుతోందని తెలియజేశారు. ఆచార్య యన్ .జి.రంగా వ్యవసాయ కాళశాల ప్రొఫెసర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులందరూ కూడా రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా నేలను సంరక్షిచుకో వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. విలియమ్స్, డిప్యూటీ తహాశీల్దార్ లక్ష్మి ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్.యం.నాగేంద్రమ్మ గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.



# గీతాంజలి లీడ్ స్కూల్ నందు ప్లాంటేషన్ డ్రైవ్



**వినుకొండ మేజర్ న్యూస్** స్థానిక గీతాంజలి లీడ్ స్కూల్ నందు ప్లాంటేషన్ డ్రైవ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పట్టణ పురవీధులలో మొక్కలను చేత బూని చేసిన ప్రదర్శన చూపర్లను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి భవిష్యత్తు తరాలకు మంచిని చేకూర్చాలని అలాగే ఎవరినో చెట్లను నరకకుండా వాటిని పెంచి కాపాడాలని కోరారు. చిన్నారులు మాట్లాడుతూ ఇప్పటికే ప్రపంచం చాలా కాలుష్యం అయిందని రాబోయే తరాలకు పరిశుభ్రమైన ఆక్సిజన్ అందాలంటే ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటి తమ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులు వారు సొంతంగా తీసుకొంచినటువంటి మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత కై ప్రతిన బూనారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి కృష్ణవేణి, కరాస్పొండంట్ కిషోర్, డైరెక్టర్ శేషగిరి రావు యేండ్లూరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీనీ కలిసిన పిడుగురాళ్ల జడ్పీటీసి



దాచేపల్లి, మేజర్ న్యూస్ దాచేపల్లి పిడుగురాళ్ల జెడ్పీటీసి సి జంగా వెంకట కోటయ్య తాడేపల్లి లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ ఎస్ డి పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను దృశ్యాలువాతో సన్మానించి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల జెడ్పీటీసి జంగా వెంకట కోటయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశ్రాంతి లేకుండా అలుపెరగకుండా ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్నారని ఆయన అన్నారు

# సామాజిక సేవ విద్యలో భాగమే

**- వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా.విజయ్ కుమార్.**



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ : విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక సేవా కూడా విద్యలో ఒక భాగంమని బాపట్ల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా. విజయ్ కుమార్ అన్నారు.గురువారం వ్యవసాయ కళాశాల- బాపట్ల విద్యార్థినులు గ్రామీణ అవగాహనా కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థినులు వారం రోజుల పాటు సామాజిక సేవా చేపడుతున్నారు. ఏ ఒ అరుణ, మాట్లాడుతూ సామాజిక సేవ చేయడం ద్వారా విద్యార్థినులకు నాయకత్వ లక్షణాలతో పాటు సామాజిక అభివృద్ధి కోసం తమ విద్యను వినియోగించుకోగలరని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా విధులలో నినాదాలను చేస్తూ,పరిసరాలను, రోడ్లను శుభ్రపరిచారు. కార్యక్రమ బాధ్యులు శ్రీనివాస్ రావు , ఎంపీడీవో పి జె విలియమ్స్,డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీప్రసాద్, శ్రీనివాస్ రావు, ఏవో అరుణ ప్రవల్య, జడ్పీ స్కూల్ హెచ్ ఎం నాగేంద్రమ్మ,వి ఏ ఏ శైలజ, మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# త్రుటిలో తప్పిన ప్రమాదం...

**- అతివేగంగా వెళుతూ కిందపడిన యువకులు.**

నకరికల్లు మేజర్ న్యూస్ ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతూ ముగ్గురు యువకులు సరిగ్గా నకరికల్లు పోలీస్ స్టేషను వద్ద క్రిందపడిన సంఘటన గురువారం నాడు మండల కేంద్రమైన నకరికల్లులో జరిగినది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఎన్నో పర్యాయాలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి అతివేగంగా వాహనాలను నడపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జి జి హెచ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకుని నిర్వహించాలి

**- కమిషనర్ కోరిన కార్మిక సంఘం నేతలు**

గుంటూరు మేజర్ న్యూస్ : ది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్- టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గౌరవనీయులు మద్దిరాల జోసెఫ్ ఇమ్మానియేల్ (మ్యాని) ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ గౌరవ కమిషనర్ పులి శ్రీనివాసులను యూనియన్ కమిటీ సభ్యులు, కమిషనర్ చాంబర్లో గురువారం కలిసారు.

ఈ సందర్భంగా మ్యాని మాట్లాడుతూ 2016 నుండి మా యూనియన్ అభ్యర్థన మేరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ ,కార్మికుల సమక్షంలో ప్రోటోకాల్ ప్రకారం గుంటూరు నగరంలోని ప్రజాప్రతినిధులను అధికారులను ఆహ్వానించి సెమీ క్రిస్మస్ జరిపించుట ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను జరిపించాలని కోరారు.స్పందించిన కమిషనర్ ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదుల మూడి మధుబాబు, ఆ యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ జనరల్ సెక్రెటరీ కోటి బాబు, నాగిపోగు సుమన్, యాకోబు, భారతి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా డాక్టర్ మాధవి

**మరో ఐదుగురు నూతన వార్డెన్ ల నియామకం**

**ఇంజనీరింగ్ కళాశాలకు చీఫ్ వార్డెన్ గా డాక్టర్ గోపికృష్ణ**



ఏ ఎన్ యు/ పెదకాకాని, మేజర్ న్యూస్:- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మహిళా వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ వర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. మహిళా వసతి గృహాలకు చీఫ్ వార్డెన్ తో పాటు అడిషనల్ చీఫ్ వార్డెన్, డిప్యూటీ వార్డెన్ లను నియమిస్తూ ఇన్చార్జి విసి ఆచార్య కే. గంగాధరరావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చీఫ్ వార్డెన్ గా బోటనీ అండ్ మైక్రో బయాలజీ విభాగానికి చెందిన అధ్యాపకురాలు డాక్టర్ జె .మాధవి నియమితులయ్యారు. అదనపు చీఫ్ వార్డెన్ గా డాక్టర్ వై. సునీత, (ఇంజనీరింగ్ కాలేజ్) డాక్టర్ ఎస్. సుజన (ఫార్మసీ కళాశాల) డిప్యూటీ వార్డెన్లుగా డాక్టర్ ఏ. ఎస్ వి రాధిక, డాక్టర్ వి. సుభాషిని, టి ఝాన్సీ లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇంజనీరింగ్ కళాశాలకు చీఫ్ వార్డెన్ గా అసిస్టెంట్ ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం .గోపికృష్ణను నియమించారు. మరొక అసిస్టెంట్ ప్రిన్సిపల్ డాక్టర్ డి చంద్రమౌళి కి అడిషనల్ చీఫ్ వార్డెన్ బాధ్యతలు అప్పగించారు. అలాగే డిప్యూటీ వార్డెన్ లుగా ఆర్. విజయ్ ప్రకాష్, యు. సతీష్ కుమార్, కె ఎస్. రాజశేఖర్, డాక్టర్ సిహెచ్ పుణ్య శేకర్, డాక్టర్ బి. విజయకుమార్ లను నియమించారు. ఏడాది పాటు వీరు వార్డెన్లుగా విధులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారిని ఇన్చార్జి విసి గంగాధర రావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కే. రత్నషీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం లు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంలో దూరవిద్య కేంద్రం ఇన్చార్జి డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై బురద జల్లటానికి వీధినాటకాలకు సిద్ధమౌతున్న జగన్.

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి.**




చిలకలూరిపేట మేజర్ న్యూస్ ప్రజా సమస్యలు ప్రస్తావించకు అసెంబ్లీకి సైతం వెళ్ల కుండా జగన్ వీధి నాటకాలు ఆడిన వైసీపీ అధినేత జగన్ మరో నాటకానికి సిద్ధమౌతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ప్రజల పక్షాన కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి సిద్ధమౌతున్నట్లు ప్రకటించారని, ఈ కార్యక్రమాల ద్వారా కుటమి ప్రభుత్వంపై బురదజల్లుడు కార్యక్రమాన్ని కొనసాగించనున్నారని ఆగ్రహం వ్యక్తం చేవారు. ప్రభుత్వంపై బురద జల్లటానికే... ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజారంజక పాలన కొనసాగిస్తూ, సూపర్ సిక్స్ పథకాల అమలులో ముందజలో ఉన్న కూటమి ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలు, ఆరోపణలు ప్రజలు పట్టించుకోరని బాలాజి వెల్లడించారు. ఆరు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుంటే మరోవైపు వైసీపీ ప్రతిపక్షంగా కూడా విఫలమైందన్నారు. గత ఐదేళ్ల కాలంలో అధికారం మత్తులో జగన్, ఆయన అనుచరులు రెచ్చిపోయారని, ప్రతిపక్ష పార్టీల నేతలపైనేకాక.. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో తన గెలుపులో కీలక భూమిక పోషించిన కుటుంబ సభ్యులను సైతం అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ దూరం చేసుకున్నారని వెల్లడించారు. ఇటీవల ఎన్నికల్లో ఘోర ఓటమి తరువాత జగన్ పాత కేసులతో పాటు.. అధికారంలో ఉన్న సమ యంలో పాల్పడిన అవినీతి అక్రమాల కేసులు కూడా రెడీగా ఉన్నాని తెలిపారు.. దీంతో త్వరలో జగన్, వైసీపీలోని ముఖ్యనేతలు జైలుకెళ్లడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచీ ఆయనో కలిసి నడిచిన నేతలు కూడా ఇప్పుడు వేరు దారి చూసుకుంటున్నారన్నారు. ఈ దిశలో కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎప్పుడూ చూడని విధంగా విపరీతమైన వ్యతిరేకత కనిపిస్తోందని, పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నివ్వడం తనను తాను కాపాడుకునే చర్యేనని వెల్లడించారు. ఐదేళ్లు పార్టీ క్యాడర్ నూ, ప్రజలనూ పట్టించుకోని జగన్ ఇప్పుడు వారితో మమేకమౌతానంటూ ముందుకు రావడాన్ని ఏ నాయకుడు స్వాగతించే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా నిర్మాణాత్మక ప్రతిపక్షంగా మసులుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు నమోదుకు గడువు పెంపు.

**టిడిపి అధికార ప్రతినిధి మురుకొండమల్లి.**

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటర్ల నమోదుకు డిసెంబర్ 9 వ తేది వరకు గడువు పెంచడం జరిగిందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుగొండ మల్లిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే గతంలో ఎమ్మెల్సీ ఓటు కోసం దరఖాస్తు చేసిన వారికి సంబంధించి,ఇప్పటి వరకూ మీ పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన బి ఎల్ ఓ మీ ఓటు దరఖాస్తు గురించి మీ ఇంటికి వెరిఫికేషన్ కు రాకుంటే, మీరు మరలా ఓటు నమోదుకు తప్పక నూతనంగా దరఖాస్తు చేయగలరు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు నమోదుకు నూతనంగా దరఖాస్తులు చేసుకోవలెనని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తెలియజేశారు.

# భూ వివాదాల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదం

**జిల్లా కలెక్టర్ కె.నాగలక్ష్మి వెల్లడి**

**ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ**

**అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**




**గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక,సూర్య బ్యూరో**

భూ వివాదాలు పరిష్కరించి సామాన్య ప్రజల సమస్యలు తీర్చేందుకు రెవెన్యూ సదస్సులు తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ పేర్కొన్నారు.

గురువారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సులు , మెగా పేరెంట్స్ %-% టీచర్స్ మీట్ పై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో రైతులు , భూ యజమానుల డాక్యుమెంట్స్ వెరిఫై చేసి కరెక్ట్ గా వున్నాయో లేదో చూసి ఏమైనా గ్రీవెన్స్ చేయడానికి గ్రామ సభ తోడ్పడుతుందన్నారు. మండలంలో రోజుకు ఒక గ్రామంలో ఒక సభ ఏర్పాటు చేయడం జరుగు తుందని, సిబ్బంది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు ఆ గ్రామంలోనే అందుబాటులో వుంటారన్నారు. రెవెన్యూ శాఖే కాకుండా సర్వే, రిజిస్ట్రేషన్, కొన్ని ప్రాంతాల్లో దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు సిబ్బంది, అటవీ శాఖ, పంచాయితీ, మున్సిపల్ కు సంబంధించి అర్జీలు వచ్చే అవకాశం వుందన్నారు. భూ అంశాలు, ఆస్తి తగాదాలకు సంబంధించి పోలీసు శాఖ అవసరమన్నారు. అన్ని శాఖల నుండి గ్రామ సభకు అధికారులను నియమించడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సులు జరిగే గ్రామ సభకు ఆ గ్రామంలో వున్న అన్ని శాఖల అధికారులు కూడా వుంటారన్నారు. ముందుగానే ఆ గ్రామానికి సంబంధించి రెవెన్యూ రికార్డులను, అడంగళ్ , 22 ఏ లిస్ట్ , హౌసింగ్ , అసైన్డ్ ల్యాండ్ సమాచారం, సబ్ డివిజన్ సమాచారం తయారు చేసి గ్రామాల్లోకి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. అక్కడ గ్రామంలోని సమాచారం సరిగ్గా వుందో లేదో ఈ రికార్డులతో చెక్ చేసుకోవచ్చన్నారు. రైతులు , ఇతర ల్యాండ్ యజమానులు వారి రికార్డులతో సరిచూసుకొని ఏమైనా తేడాలు వుంటే గ్రామ సభలో అక్కడికక్కడే పరిష్కరిస్తారన్నారు. గ్రామ సభ జరిగే గ్రామంలో ఆ రోజుకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ గా సబ్ డివిజన్ మ్యూటేషన్ కొరకు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని , రైతులెవరికైనా సమస్యలు వుంటే ఆ రోజు వరకు ఉచితంగా సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. ఈ రెవెన్యూ సదస్సులకు సంబంధించి రాజకీయ ప్రతినిధులతో , రైతులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, అలాగే రెవెన్యూ సిబ్బంది , తహశీల్దార్లకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయడానికి మీడియా , ప్రజలు, సోషల్ మీడియా, టాంటాం ద్వారా సమాచారం తెలియజేయాలని కోరుతున్నానన్నారు. ల్యాండ్ రికార్డ్స్ లో ఏమైనా గ్రీవెన్స్ వున్న వారికి ఈ గ్రామ సభల ద్వారా వారి సమస్యలు తీర్చడానికి జిల్లా యంత్రాంగం సహాయం అందిస్తుందని తెలియజేస్తున్నానన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచే లక్ష్యంతో ఈ నెల ఏడవ తేది నుండి మెగా పేరెంట్స్ - టీచర్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ఒక స్టూడెంట్ స్కూల్ లో ఎలా చదువుతున్నాడు , అక్కడ టీచర్లు ఎలా చూస్తున్నారు , విద్యార్ధి ఏ విధంగా ఇంప్రూవ్ అవుతున్నాడో తల్లితండ్రులకు తెలియజేయడానికి ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొందించిన హోలీ స్టిక్ ప్రోగ్రాం కార్డులతో తల్లితండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ప్రతి యొక్క పిల్లవానికి ఏడవ తేది ఉదయం క్లాస్ లో ఇవ్వడం జరుగుతుందన్నారు. పేరెంట్స్ వచ్చి స్కూల్ వాతావరణం అక్కడ వుండే సౌకర్యాలు , ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నది విషయాలను స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ వారు తెలియజేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు , డోనర్స్ , ఓల్డ్ స్టూడెంట్స్ కూడా ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటారన్నారు. స్కూల్ లో పండుగ వాతావరణం కల్పించి రంగోళీ లు, గేమ్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు . పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పిల్లల తల్లితండ్రులకు కూడా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 1064 హై స్కూల్స్ , ప్రైమరీ , అప్పర్ ప్రైమరీ స్కూల్స్ మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని , తల్లి తండ్రుల అభిప్రాయాలు, సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి షేక్. ఖాజావలి, జిల్లా విద్యా శాఖాధికారిణి సి.వి.రేణుక పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ థెరలైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం

చేబ్రోలు, మేజర్ న్యూస్



చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ- హైదరాబాద్‌లోని థెరలైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బుధవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థెరలైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరక్టర్ యలమంచిలి శ్రీనివాసరావుతో యూనివర్సిటీ డీన్ పీసీఎఫ్ డాక్టర్ దిరిశాల విజయరాము అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారని తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఎం.ఫార్మసీ చదివే ఇద్దరు విద్యార్థులకు నెలకు రూ.10,000 చొప్పున రెండు సంవత్సరాలు అందిస్తామన్నారు. ఇలా 2024%-%25 విద్యా సంవత్సరం నుంచి 2029%-%30 విద్యా సంవత్సరం అంటే 5 బ్యాచ్‌ల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌ను అందజేస్తామన్నారు. అంతేకాకుండా ఫ్యాకల్టీ ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడిగా పరిశోధనలు, ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, అకడమిక్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, టెక్నికల్ అసిస్టెన్స్ చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియు ఇండస్ట్రీ%-%అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని థెరలైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరక్టర్ యలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అధ్యాపకులను, విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.